జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :219 పేజీలు 8 వెల : 5 మంగళవారం 19 మే 2026

బుల్లెట్ వేగంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ

సిఎం చంద్రబాబుతో ప్రతినిధుల భేటీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ భారీ పెట్టుబడితో తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ప్రతినిధులు సోమవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ సీఈఓ గోవింద రాజన్ నేతృత్వంలోని బృందం సీఎంను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా బుల్లెట్ మోటార్ సైకిల్ మోడళ్లను సీఎం పరిశీలించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. బు÷-లలెట్ మోటార్ సైకిల్ తయారీ యూనిట్‌కు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకాలను కల్పించటంపై ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం రాళ్లకుప్పం, వానల్లూరు గ్రామాల వద్ద రూ.2500 కోట్ల పెట్టుబడితో రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి 18 నెలల్లోనే ఉత్పత్తి ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోందని సీఎం పేర్కొన్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ తయారీ యూనిట్‌లో అత్యాధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ప్రధాన తయారీ ఎ÷-లాంట్‌తో పాటు టెస్టింగ్ ట్రాక్, పరిశోధనా కేంద్రం, వెండార్ పార్క్ ఎకోసిస్టమ్ కూడా నిర్మించనున్నట్లు వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో ఆటోమొబైల్ రంగానికి కొత్త ఊపు రానుందని భావిస్తున్నారు. ఈ ఎ÷-లాంట్ ద్వారా ఏడాదికి సుమారు 9 లక్షల మోటార్ సైకిళ్లు ఉత్పత్తి చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అలాగే ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 15 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్ త్వరలో 'ప్లెయింగ్ ప్లీ అ6' పేరుతో ఎలక్ట్రిక్ వేరియంట్ మోడల్‌ను కూడా మార్కెట్‌లోకి తీసుకురానున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు వివరించారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో కూడా ఏపీ కీలక కేంద్రంగా మారే అవకాశం ఉందని ప్రతినిధులు పేర్కొన్నారు.

మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం

ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు

నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన

ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఎపి అగ్రగామి

న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశ

యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరంలో లోకేశ్

న్యూఢిల్లీ: ఏపీని భవిష్యత్తు న్యూక్లియర్ ఆర్థికవ్యవస్థలో నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడం తమ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్నేపథ్యంలో ఇది కీలకంగా మారగలదని పేర్కొన్నారు. న్యూక్లియర్ ఎనర్జీ ఇనిస్టిట్యూట్, యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం సంయుక్తంగా యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా పేరిట యూఎస్ న్యూక్లియర్ ప్రతినిధులతో సోమవారం ఢిల్లీలో నిర్వహించిన సదస్సుకు మంత్రి నారా లోకేశ్ అతిథిగా హాజరై ప్రసంగించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నామని అన్నారు. పారిశ్రామికీకరణలో వేగం, అమలు అత్యంత ముఖ్యమని చెప్పుకొచ్చారు. ఇందులో న్యూక్లియర్ ఎకోసిస్టమ్ ప్రముఖ పాత్ర వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తదుపరితరం రియాక్టర్ సిస్టమ్స్ వంటి ఆధునిక న్యూక్లియర్ సాంకేతికతలు, మాడ్యులర్ తయారీ, సప్లయ్ చైన్ పంపిణీ, స్కేలబుల్ వినియోగం నమూనాలకి విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. భారత్‌లో ఇంజనీరింగ్ ప్రతిభ, తయారీరంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇది భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు ఒక చరిత్రాత్మక
అవకాశాన్ని కల్పిస్తుందని
తెలిపారు. ఏపీకి అనేక అదనపు ప్రయోజనాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. తమకు సువిశాలమైన తీరప్రాంతం, శక్తివంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విస్తతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్ఠాత్మకమైన పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందని చెప్పుకొచ్చారు. పర్యావరణ వ్యవస్థ ఆలోచనా విధానం ముఖ్యమని అన్నారు. సాంకేతిక సహకారాలు, తయారీ భాగస్వామ్యాలు, సప్లై చైన్ అభివృద్ధి, ఇంజనీరింగ్ ఎకోసిస్టమ్స్, రీసెర్చ్ భాగస్వామ్యాలు, స్కిల్లింగ్, వర్క్‌ఫోర్స్ అభివృద్ధి, పారిశ్రామిక ప్రమాణాలు, భవిష్యత్తు సాంకేతికల అమలుకు విశ్వసనీయ గ్లోబల్ భాగస్వాములతో పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్

హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి

కేరళంలోనూ మహిళలకు ఉచిత బస్సు

సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక విభాగం

ఆశావర్కర్ల గౌరవ వేతనం 3వేలకు పెంపు

కేరళం సిఎం సతీశన్ కీలక నిర్ణయాలు

ఉద్యోగాలు చేసే మహిళలు, విద్యార్థినులు, రోజువారీ ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయనున్నట్టు కూడా ప్రకటించారు. వృద్ధతరం పెరుగుతుండటం, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

ఖరీఫ్ సాగుకు సిద్ధంగా ఉండండి

జూన్ 1నుంచి కాలువల్లోకి నీరు విడుదల

రైతులకు మంత్రులు అచ్చన్న, రామానాయుడు భరోసా

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

తిరువనంతపురం: కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

అమృత్ పథకంతో ఇంటింటికీ మంచినీరు

నెల్లూరు: రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నదీజలాలను అందిస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. రాష్ట్రంలో రూ.14 వేల కోట్లతో అమృత్ పథకం కింద పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరులోని 54వ డివిజన్‌లో 350 కిలోలీటర్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న మంచినీటి ట్యాంకు పనులకు నారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గందరగోళం చేసి వెళ్లారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా.. కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో రాజీపడట్లేదు. సీఎం చంద్రబాబు ప్రజారంజక పాలన అందిస్తున్నారు. ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం. పీ4 ద్వారా పేదలకు చేయూతనిచ్చేందుకు నా వంతు కృషి చేస్తున్నా. పేదరిక నిర్మూలన.. విద్యాభివృద్ధితోనే సాధ్యం అని నారాయణ తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించడంతో పాటు, పేదలకు పథకాలను అందచేస్తున్నామని అన్నారు. ఇకపోతే అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు.

ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

హైదరాబాద్: ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నె÷-లకెస్ రోడ్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే

కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్‌స్టలెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్ ÷ర్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశుసంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.

ఖరీఫ్ సాగుకు సిద్ధంగా ఉండండి

అమరావతి: రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధంగా ఉండాలని, జూన్ 1 నుంచి కాలువల్లోకి సాగునీరు విడుదల చేస్తామని మంత్రులు ప్రకటించారు. ఖరీఫ్-2026 సాగునీటి విడుదలపై మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. కాలువల్లో పూడిక తొలగింపు పనులను మే చివరికి పూర్తి చేయాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. గత సీజన్‌లో 2025-26 ఖరీఫ్‌లో 99.35 లక్షల ఎకరాలకు 888 టీఎంసీల నీటి సరఫరా చేశామని, రబీ సీజన్‌లో 23.67 లక్షల ఎకరాలకు 153 టీఎంసీల నీరు అందించామని మంత్రులు తెలిపారు. రాష్ట్ర రిజర్వాయర్లలో 461 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని వెల్లడించారు. గోదావరి డెల్టాకు జూన్ 1 నుంచి సాగునీరు విడుదల చేయనున్నట్లు మంత్రులు ప్రకటించారు. కృష్ణా డెల్టాకు జూలై 1 నుంచి, నాగార్జున సాగర్ ఆయకట్టుకు జూలై చివరికి, కె.సి. కెనాల్‌కు జూలై 15 నుంచి, వంశధార ఆయకట్టుకు జూన్ 15 నుంచి సాగునీరు విడుదల చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి

అచ్చెన్నాయుడు వర్చువల్ మీటింగ్ నిర్వహించారు. ఖరీఫ్-2026 ప్రణాళికలు, ఎల్ నినో ప్రభావంపై సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఎరువులు పక్కదారి పడితే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. యూరియా సరఫరా కోసం రైతులకు ప్రత్యేక కార్డులు అందజేస్తామని, అవసరం మేరకు ఆ కార్డు ద్వారా యూరియా తీసుకోవచ్చని తెలిపారు. ముందస్తు నిల్వలు వద్దని, రెండు-మూడు దశల్లో నానో యూరియా వినియోగించాలని సూచించారు. యుద్ధం కారణంగా యూరియా దిగుమతులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అందువల్ల యూరియాను అవసరం మేరకు మాత్రమే వాడాలని రైతులకు అచ్చెన్నాయుడు సూచించారు. ఐదేళ్లూ అధికారంలో ఉండి రైతాంగాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టిన వైసీపీ పాలకులు ఇప్పుడు రైతులపై సానుభూతితో మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. 'వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిన్నది. రైతులకు సరైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందక ఇబ్బంది పడ్డారు. పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టపోయారు. రైతు భరోసా పేరుతో చెప్పినంత ఇవ్వకుండా మోసం చేశారని మంత్రి పేర్కొన్నారు. మామిడి రైతుల సమస్యలపై మాట్లాడే ముందు వైసీపీ హయాంలో ఉద్యాన రైతులు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకోవాలన్నారు. వైసీపీ పాలనలో మొక్కజొన్న రైతుల పరిస్థితి దారుణంగా లేదా? కనీస మద్దతు ధర అమలులో విఫలం కాలేదా? రైతులు రోడ్లపై ఆందోళన చేసినా

వైసీపీ ప్రభుత్వం పట్టించుకుందా? కేవలం ప్రచార రాజకీయాలు తప్ప.. రైతు సంక్షేమం పట్టించుకున్నారా?

అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు సంబంధించిన ప్రతి అంశంపైనా సమీక్ష చేస్తున్నాం. నిజంగా రైతుల కోసం పని చేయాలనే ఉద్దేశం వైసీపీ నేతలకు ఉంటే చౌక బారు విమర్శలు మానాలని హితవు పలికారు.

మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

న్యూఢిల్లీ: భారత్-నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు.పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

మ్యూజియాలు జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలు

హైదరాబాద్:మ్యూజియాలు అనేవి కేవలం పురాతన వస్తువుల నిల్వ కేంద్రాలు మాత్రమే కావని, అవి మన నాగరికత, సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు, జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రపంచ వారసత్వ సంపదను రక్షించడం అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా సోమవారం పబ్లిక్ గార్డెన్ లోని రాష్ట్ర మ్యూజియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణలో పరమార జగద్దేవుని శాసనాలు, స్టకో స్కల్ప్చర్స్ ఇన్ సెంటెనరీ మ్యూజియం అనే పుస్తకాలతో పాటు బ్రోషర్లను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఒక దేశ గొప్పతనం, నాగరికత, సంస్కృతి, సాంప్రదాయాలు అన్నీ మ్యూజియాలు, వారసత్వ సంపద ద్వారానే భావితరాలకు చేరుతాయని అన్నారు. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు లేని కాలంలో అద్భుతమైన కట్టడాలను మన పూర్వీకులు నిర్మించారని, వాటిని చూసి తరించక పోతే జీవితం సంపూర్ణం కాదని తెలిపారు. ÷చామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం లభించడం తెలంగాణ చరిత్రకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకువచ్చిందని, ఈ వారసత్వ కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక పటంలో మరింత ప్రతిష్టాత్మకంగా నిలపాలని ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారసత్వ సంపద పరిరక్షణ, మ్యూజియాల అభివృద్ధి, చారిత్రక కట్టడాల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. చారిత్రక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు, సందర్శకులకు మెరుగైన సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా గైడ్ లకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీని కోసం రూ. 5 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ వాణి ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఆర్కియాలజీ, మ్యూజియాలజీ రంగాల్లో నూతన కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని వారసత్వ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్నపిల్లలు, విద్యార్థులు, యువత మ్యూజియాలను సందర్శించి చరిత్రపై అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో వరల్డ్ మన్యూమెంట్ ఫండ్ బోర్డు మెంబర్ షాలిని భూపాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ గౌతమి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, కేంద్ర పురావస్తు శాఖ సూపరి÷-టనెండెంట్ నిఖిల్ దాస్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేద కుమార్, ఇంటాచ్ (ఎఐ÷ంఅఊ) కన్వీనర్ అనురాధ రెడ్డి, చరిత్రకారులు డా. ఈమని శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం

మత ఆధారిత సంక్షేమ పథకాలు రద్దు

ఇమామ్‌లు, పూజరులకు గౌరవ వేతనం రద్దు

అన్నపూర్ణ పథకం కింద అర్హులైన మహిళలకు 3వేల సాయం

కోల్‌కతా: సువేందు అధికారి నేతృత్వంలోని వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సోమవారం సీఎం సువేందు అధికారి అధ్యక్షతన బెంగాల్ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను నిలిపివేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. 2026, జూన్ నుంచి ఈ పథకాలు నిలిపివేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ కార్యక్రమాలకు మతం రంగు పులమకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని గత టీఎంసీ సర్కార్ ఇమామ్‌లు, ముఅజ్జిన్‌లు, ఆలయ పూజారులకు నెలవారీ గౌరవ వేతనాన్ని అందించిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా ఉన్న ఇమామ్‌లకు ప్రభుత్వం నెలవారీ గౌరవ వేతనాన్ని అందించింది. ఈ పథకం కింద ఆర్థికంగా బలహీన వర్గాల నుంచి వచ్చిన ఇమామ్‌లు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందజేసేవారు. అలాగే, మసీదులలో భక్తులను ప్రార్థనకు పిలిచే ముఅజ్జిన్‌లకు కూడా ఇదే విధమైన ఆర్థిక సహాయ అందించారు. ఈ రెండు పథకాలకు నిధులనూ మైనారిటీ సంక్షేమ శాఖ నుంచి ఇచ్చేవారు. పంపిణీ చేశారు. ఇమామ్‌ల మాదిరిగానే హిందూ పూజారులు లేదా పురోహితుల కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. ఈ పథకం కింద ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన పురోహితులు నెలకు రూ.2 వేల గౌరవ వేతనాన్ని అందుకున్నారు. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ

ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఘోర పరాజయం పాలైంది. దీంతో బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన సువేందు అధికారి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే గత టీఎంసీ సర్కార్ అమలు చేసిన మత ఆధారిత సంక్షేమ పథకాలను సువేందు అధికారి రద్దు చేశారు. ఇకపోతే బీజేపీ ప్రభుత్వం పలు ఇతర సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై నిర్ణయం తీసుకుంది.క్యాబినెట్ భేటీలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపై చర్చ జరిపి, ఆమోదం తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి 'అన్నపూర్ణ' పథకం అమలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.

ఈ పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే, ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు జూన్ 1వ తేదీ నుంచి ఉచిత ప్రయాణం కల్పిస్తారు. ఇక, ప్రభుత్వ ఉద్యోగుల కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక ఆరోగ్య రంగంలో కూడా పెద్ద మార్పులు తీసుకురానున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. పీఎం విశ్వకర్మ, పీఎమ్ ఫసల్ బీమా యోజన, పీఎం శ్రీస్కూల్స్ వంటి కేంద్ర పథకాలను కూడా పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

మరోసారి "సిఎన్‌జి మోత"

రెండు రోజుల్లో రెండుసార్లు పెంచిన కేంద్రం:

కిలోకు రూపాయి పెంపు త్వరలో మళ్లీ పెట్రో బాదుడు?

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ ఇంధన ధరల పెరుగుదలతో ఇప్పటికే సతమతమవుతున్న ప్రజానీకానికి కేంద్ర ప్రభుత్వం మరోసారి షాక్ ఇచ్చింది. వాహనాలకు వినియోగించే సిఎన్‌జి కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ధరను మరోసారి పెంచింది. కిలో సిఎన్‌జిపై ఒక్క రూపాయి ధర పెంచుతూ ఆదివారం నిర్ణయం తీసుకుంది. రెండు, మూడు రోజుల క్రితం పెట్రో, డీజిల్ ధరల పెంపు సందర్భంగా సిఎన్‌జిపై కూడా కిలోకు రెండు రూపాయలు పెంచిన సంగతి తెలిసిందే.. తాజాగా మరోసారి రూపాయి పెంచడంతో సిఎన్‌జిపై కూడా మూడు రూపాయలు పెంచినట్లయ్యింది.దీంతో వాహనదారులతో పాటు, ఆటో,క్యాబ్ డ్రైవర్లలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పెరిగిన ధరాభారాన్ని భరించే విషయంపైనే ఆటో,క్యాబ్ డ్రైవర్లు మల్లగుల్లాలు పడుతున్నారు. తాజాగా మరో రూపాయి పెరగడంతో వారి పరిస్థితి దారుణంగా మారింది.

దీంతో ఆ భారం మొత్తాన్ని సాధారణ ప్రజలపై మళ్లించే అవకాశం ఉందన్న అభిప్రాయం వినపడుతోంది. దీంతో ప్రజానీకం పెట్రో ధరల పెంపుతో పాటు, సిఎన్‌జి భారాన్ని కూడా మోయక తప్పని స్థితి ఏర్పడుతోంది. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో సిఎన్‌జి ధర 80 రూపాయలకు చేరింది. ముంబాయిలో 84 రూపాయలు, హైదరాబాద్‌లో 100 రూపాయలకు అమ్ముతున్నారు అని..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు. విజయవాడలో శనివారం కిలో సిఎన్‌జిని రూ.91.50కు అమ్మగా ఆదివారం రూ. 93కు విక్రయించారు. పెరుగుతున్న పెట్రోలు, డీజిల్ ధరలతో బెంబెలెత్తి ఆటో, క్యాబ్ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో సిఎన్‌జికి మారిన విషయం తెలిసిందే. ఇప్పుడు సిఎన్‌జి ధర కూడా సెంచరీకి చేరువ అవుతుండటం గమనార్హం..

త్వరలో పెట్రో బాదుడు తప్పదా?

ఇటీవలే పెట్రోలు, డీజిల్‌పై లీటర్‌కు మూడు రూపాయల ను కేంద్ర ప్రభుత్వం పెంచిన విషయం తెలిసిందే. ఈ పెంపుదల కేవలం ప్రారంభమేనని,త్వరలో భారీగా పెరిగే అవకాశముందని సమాచారం.మార్కెట్ వర్గాల నుండి అందుతున్న సమాచారం మేరకు ఈ సారి ఏకంగా లీటర్‌కు పది రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది.ఈ మేరకు పెట్రో కంపెనీలు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే పెంచిన ధరలతో కంపెనీలకు 10 శాతం మాత్రమే నష్టం తగ్గిందని చెబుతున్నారు. ప్రస్తుతం పెట్రోల్ విక్రయాలపై లీటరుకు రూ.11 నుంచి రూ.20 వరకు, డీజిల్‌పై రూ.30 నుంచి రూ.39 వరకు నష్టాన్ని భరిస్తున్నట్లు ఆ కంపెనీలు చెబుతున్నాయి. దీని వల్ల రోజుకు వెయ్యికోట్ల రూపాయల వరకు నష్టాన్ని భరించాల్సి వస్తోందని. ఇదే మాదిరి కొనసాగితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలోనే లక్ష కోట్ల రూపాయలకు తమ నష్టం చేరుతుందని పెట్రో కంపెనీలు కేంద్రానికి నివేదించినట్లు సమాచారం.

రూపాయి విలువ తగ్గుతుండటం కూడా నష్టాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో

కనీసం 20నుండి 30 శాతం పెంచాలని కంపెనీలు కోరుతున్నాయని సమాచారం. ఇదే విషయాన్ని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హరదీప్ సింగ్ దృష్టికి కూడా ఆ సంస్థలు తీసుకువెళ్లాయి. ఒకేసారి కాకుండా విడతల వారీగా ధరల పెంపునకు ఆయన అంగీకరించినట్లు సమాచారం. దీంతో రవాణా వ్యయాలు పెరగడంతో కూరగాయలు, నిత్యావసర వస్తువులు, నిర్మాణ సామగ్రి, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు రానున్న రోజుల్లో మరింతగా పెరగనున్నాయి..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

ఆరోగ్యం ఫిట్నెస్ పై అవగాహన కల్పించేందుకు 2కే రన్: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23 వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2 కె రన్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. జెండా ఊపి 2 కే రన్ ప్రారంభించి అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు,చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్..అలైవ్ లో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించామని డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. చైల్డ్ సేఫ్టీ వీక్ కింద మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని, పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి,డీవైఎస్ఓ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

కోటి 15 లక్షలతో కరాలపాడు గ్రామాభివృద్ధికి శ్రీకారం

కరాలపాడు టీడీపీ నాయకుడు షేక్ జానీ వెల్లడి

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 18 :

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలం లోని కరాలపాడు గ్రామ అభివృద్ధికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కరాలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ జానీ విలేకరులతో మాట్లాడుతూ, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, కూటమి ప్రభుత్వ పాలనలో గురజాల నియోజకవర్గం సరికొత్త ప్రగతి పథం వైపు అడుగులు వేస్తోంది అని జానీ అన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి యే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని షేక్ జానీ అన్నారు. ఇందులో భాగంగానే కరాలపాడు గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు రూ. కోటి 15 లక్షల భారీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ నిధులతో గ్రామంలో మౌలిక వసతుల కల్పన, రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ మరియు ఇతర ప్రజా ఉపయోగకర పనులను వేగవంతం చేసి పూర్తి చేశారు అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం నేడు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని స్థానిక నాయకులు, ప్రజలు అహర్నం వ్యక్తం చేస్తున్నారు. గురజాల ప్రగతి ప్రస్థానం యరపతినేని ఆధ్వర్యంలో ఇలాగే నిరంతరాయంగా కొనసాగుతుందని షేక్ జానీ ధీమా వ్యక్తం చేశారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం నిర్వహినకు సిద్ధం చేయాలని: జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఏర్పాట్లపై ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రజలను ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం పెంచేందుకు ఉద్దేశించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ఇప్పటికే గ్రామ మండల మరియు నియోజకవర్గ స్థాయి సమావేశాలను పూర్తి చేయడం జరిగిందని ఈనెల 22న జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించాలని ఈ సమావేశానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు తదితర ఏర్పాటు చేయాలని సమావేశం ప్రాంగణంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల సంబంధించి స్టాళ్లను ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రజలకు వివరించేందుకు శాఖల వారీగా ఇందిరమ్మ ఇండ్లు,మాహాలక్ష్మి,గృహ జ్యోతి,రైతు బీమా,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్న రకం వడ్లకు ప్రోత్సాహకం,ఆసరా పింఛన్లు తదితర పథకాల వివరాలను సిద్ధం చేయాలని, లబ్ధిదారులతో మాట్లాడించేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

బండి భగీరథ్ కేసు కొత్త సెక్షన్‌ను జోడించిన పోలీసులు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

బండి భగీరథ్ కేసులో పోలీసులు కొత్తగా మరో సెక్షన్‌ను జోడించారు బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడని ఆరోపణల నేపథ్యంలో బిఎన్ఎస్ 64(2)(ఎం) సెక్షన్‌ను కేసులో చేర్చారు.ఈ సెక్షన్ రుజువైతే కనీసం 10 సంవత్సరాలు జైలు శిక్ష లేదా జీవిత ఖైదు పడే అవకాశం ఉంది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే బండి భగీరథ్‌పై బిఎన్ఎస్ 64(2)(ఎం),బిఎన్ఎస్ 74, బిఎన్ఎస్ 75 సెక్షన్లు,ూజూూ సెక్షన్ 5(1) తీ/ఇ 6 సెక్షన్లు నమోదు చేశారు. బాధితురాలి స్టేట్‌మెంట్ ఆధారంగా పోలీసులు ఈ కొత్త సెక్షన్‌ను జోడించారు.

బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఈనెల 8న బండి భగీరథ్‌పై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని సిట్ ఏర్పాటు చేశారు. విచారణలో భాగంగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేసినప్పటికీ గైర్హాజరయ్యారు. హైకోర్టులో మధ్యంతర బెయిల్ కోసం భగీరథ్ పిటిషన్ వేయగా, అక్కడ కూడా అతడికి నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో,భగీరథ్ పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. భగీరథ్‌ను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీలో చెర్లపల్లి జైలుకు పోలీసులు తరలించారు.

కరీంనగర్ జిల్లాలో 50 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి: మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రూ.237 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

రికార్డు స్థాయిలో వారంలో 80 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు వచ్చే వారంలో లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం. రైతులకు ఇబ్బందులు రానివ్వం

రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.కరీంనగర్ జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంలో 50 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని, వచ్చేవారం లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు లక్ష్యంగా నిర్దేశించామని, ఇప్పటి వరకు రైతులకు 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్లు ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. కరీంనగర్ జిల్లాలో 319 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సీజన్లో 3.61 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటికీ 3 లక్షల ఒక వెయ్యి మెట్రిక్ టన్నులు కొనుగోళ్ల కోసం వచ్చిందని తెలిపారు.

వచ్చిన ధాన్యం నుండి ఒక లక్ష 58 వేల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశామని, రైతులకు ఇందుకు సంబంధించి 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని వారం రోజుల్లోనే రికార్డు స్థాయిలో 80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. రానున్న వారంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికతో ఉన్నామని అన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉంటూ సజావుగా సాగేలా చూడాలని తెలిపారు. రానున్న రెండు వారాలు మరింత కీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీల సమస్య ప్రధానంగా కనిపిస్తోందని, లోకల్ హమాలీలను ప్రోత్సహిస్తూ ఈ సమస్యను అధిగమించాలని మంత్రి సూచించారు. ధాన్యం రవాణాకు సంబంధించి పూర్తిస్థాయిలో అధికారాలు ఇచ్చామని, లారీ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించి కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ కు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూసుకోవాలని, జిల్లా పంచాయతీ అధికారి హమాలీల సమస్య పరిష్కారమయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ధాన్యం లోడు పూర్తయిన ప్రతి వాహనం 24 గంటల్లోగా మిల్లులో అన్లోడ్ అయ్యేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎక్కువ పరిమాణంలో ధాన్యం కొనుగోలు చేస్తూ ఇంటర్మీడియట్ గోదాములను స్టోరేజీ కోసం వినియోగించాలని సూచించారు.

మిల్లర్లకు అన్ని విధాలా ప్రభుత్వం సహకరిస్తుందని, అదే రీతిలో రబీ ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లు అధికారులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తనీయవద్దని అన్నారు.

ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, రైస్ మిల్లులు, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ ఏ పీ సెట్ 2026 ఫలితాలలో స్కాలర్స్ కళాశాల విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు.

ఉదయం న్యూస్ వనపర్తి.

ఇంజనీరింగ్ మరియు అగ్రికల్చర్ ఎంట్రన్స్ పరీక్షలలో స్కాలర్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ర్యాంకులు సాధించారు.అగ్రికల్చర్ విభాగంలో కె. తేజ హరిణి 3634 ర్యాంకు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానం పొందడం విశేషం.అదేవిధంగా డి. మహేష్ -- 6257, జి. గాయత్రి -- 8208, అలీషా సాజీ -- 8334, జి. బాంధవి -- 9756, ఎస్. వర్షిత -- 11159, టి. బిందు -- 11519, కే. హరిత రాణి -- 14674, ఎన్. రాంచరణ్ -- 15575, ఎం. ప్రత్యూష -- 15738, సి. మమత -- 15899, ఎన్. చరిత -- 16349, జి. స్పందన -- 16734, డి. పల్లవి -- 17457, వై. జ్ఞానేశ్వరి -- 18926 ర్యాంకులు సాధించి కలశాలకు ఎప్పటిలాగే మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా అగ్రికల్చర్ మరియు ఇంజనీరింగ్ విభాగాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్య సభ్యులు డాక్టర్ పి. జగదీశ్వర్, డాక్టర్ జి. వరప్రసాదరావు, డాక్టర్ ఎల్. సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ బి. నాగేశ్వర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాళ్లు ఏ. శ్రీధర్, బి. మధుసూదన్ గుప్తా, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది శాలువాలు, బొకేలు అందించి ఘనంగా సత్కరించారు.

అన్నప్రసాద శాలను తనిఖీ చేసిన దేవాలయ మేనేజర్ ఈశ్వర చారి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

కలియుగ కాలజ్ఞాని శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మటములో జరుగుతున్న నిత్య అన్నదాన ప్రసాద శరణు సోమవారం దేవాలయ మేనేజర్ ఎన్ ఈశ్వర చారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తాదులను ఆయన భోజనాలు ఎలా ఉన్నాయో, అందులో వడ్డించే కూరలు ఏ విధంగా ఉన్నాయి అని భక్తాదులను అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మంగారిమఠం దేవస్థానం పరిధిలో ప్రతిరోజు ఎంతమందికి అయితే భోజనం పెట్టాలని ఉంటుందో అంతకంటే ఎక్కువ మందికే ప్రతిరోజు భోజన ప్రసాదాలను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా భక్తాదులకు రుచికరంగా ఉండే విధంగా అన్ని రకాల వంటలు బాగా ఉండేలా చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మం గారి మఠానికి వచ్చే భక్తాదులు ఎవరైనా మనస్ఫూర్తిగా భోజనం చేయాలని మేనేజర్ ఈశ్వర చారి భక్తులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా భక్తాదులు ఎవరైనా స్వామివారి అన్న ప్రసాదానికి విరాళాలు ఇవ్వాలనుకుంటే దేవాలయ కార్యాలయంలో అచ్చు రసీదు పొంది మీరు కోరిన తేదీలలో భోజనాలను పంపిణీ చేసేలాగా నమోదు చేసుకుని డబ్బులు చెల్లించాలని, అదేవిధంగా మటన్ పేరు చెప్పుకొని అనేక రకాల వ్యక్తులు అన్నదాన ప్రసాదానికని చెప్పుకుంటూ మీ దగ్గర డబ్బులు వసూలు చేసుకుంటూ ఉంటారని అటువంటి వారిని నమ్మకుండా మీరు అన్నప్రసాదానికి ఇచ్చే డబ్బులకు తగిన రసీదులను పొందినప్పుడే ఆ నిధులు మఠం అన్నదాన ప్రసాదశాలకు చెందుతాయని అప్పుడే మీరు కోరిన తేదీలలో అన్న ప్రసాదం మీ పేరు మీద భక్తాదులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా అనేకమంది అన్న ప్రసాదం స్వీకరిస్తున్న సమయంలో మేనేజర్ ఈశ్వర చారి పలువురిని అడిగి భోజనాలు కూరలు ఎలా ఉన్నాయి

మండల వివోఏ లకు సెల్ ఫోన్లు పంపిణీ

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 18 :

పిడుగురాళ్ల పట్టణంలోని మండల సమైక్య కార్యాలయం నందు సోమవారం ఉచిత ఆండ్రాయిడ్ 5జి మొబైల్ ఫోన్లను పిడుగురాళ్ల రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు మంగళవారం వివోఏ లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరాపురం పి ఏ సి ఎస్ చైర్మన్ ఎడ్లపల్లి శివన్నారాయణ, జానపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పాళ్ళ సాంబయ్య, మేకల రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి పిడుగురాళ్ల ఎ.ఎం.సి డైరెక్టర్ పాదర్థి రాజేశ్వరి, పిడుగురాళ్ల రూరల్ మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు ఈదర అనురాధ, ముప్పాళ్ళ రమేష్, ఆంజనేయులు, మండల సమైక్య జ్యోతి, ఇంచార్జ్ ఏపిఎం, పలువురు సీసీలు, మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివోఏలు, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని రా రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించి: జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి వారి మిల్లులలో వరి ధాన్యాన్ని దించుకోవడంపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఈసారి రబీ సీజన్లో తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వరిధాన్యం పండిందని వాటిలో దాదాపు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఇప్పటికే 1లక్షా 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని నేడు మరొక 20 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని తెలిపారు. వాతావరణం అనుకూలించి అధికంగా ధాన్యం దిగుబడి వచ్చిందని అన్నారు.గ్రామాల వారీగా రైస్ మిల్లుల వారిగా ధాన్యాన్ని కేటాయిస్తామని జిల్లాలోని రా రైస్ మిల్లర్లు వారి మిల్లులో 40 శాతం కెపాసిటీతో మొత్తం 1లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించారు. రానున్న ఖరీఫ్ సీజన్లో జిల్లాలో అధిక శాతం సన్న రకం వరి ధాన్యాన్ని రైతులతో పండించేందుకు ప్రభుత్వ ఆదేశాలు మేరకు రైతులను మోటివేట్ చేస్తున్నామని మిల్లర్లు కూడా రైతులకు సన్న రకం వరి ధాన్యాన్ని పండించడంపై చైతన్యం తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపికృష్ణ, రా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

నిబంధనలను తుంగలో తొక్కి మెరిట్ కు అన్యాయం చేస్తున్న డిఇఓ పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్

నరసరావుపేట, ఉదయం న్యూస్, మే 18 :

పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓకి ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కోట సాయికుమార్ మాట్లాడుతూ, పల్నాడు జిల్లా సమగ్ర శిక్ష జి సి డి ఓ, ఏ ఎల్ ఎస్ సి ఓ పోస్టుల భర్తీపై డీఈవో పల్నాడు జిల్లాఅక్రమాల గురించి 2026 ఏప్రిల్ నెలలో పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో (సమగ్ర శిక్ష) ఖాళీగా ఉన్న జి సి డి ఓ మరియు ఏ ఎల్ ఎస్ సి ఓ పోస్టులు డిప్యూటేషన్ పై భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి ఉన్నారు అని అన్నారు. సదరు పోస్టులకు సంబంధించి మెరిట్ లిస్టులు మే 1 వ తారీఖున సిద్ధమైనప్పటికీ డిఇఓ నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని అభ్యర్థులకు అదనపు మార్పులు కలపాలని దుర్బుద్ధితో మెరిట్ లిస్టులను కలెక్టర్ కార్యాలయానికి పంపకుండా ఆపేశారు అని అన్నారు. 10 రోజుల జాప్యం తరువాత డిఇఓ తను నిర్ణయించుకున్న అభ్యర్థులకు అర్హత లేకున్నా కమిటీపై ఒత్తిడి తెచ్చి అదనపు మార్కులు కలపడం జరిగినది అని అన్నారు. (డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్) ట్రైనింగ్ ఇచ్చిన అభ్యర్థులకు మాత్రమే అదనపు మార్కులు కలపాలి అన్నారు. కానీ సదరు డిఇఓ తను ఎంచుకున్న అభ్యర్థులకు డిఆర్పి ట్రైనింగ్ ఇచ్చినట్టు సర్టిఫికెట్ లేకున్నా డిఆర్పి గా ట్రైనింగ్ తీసుకున్నారు అనే నెపంతో అదనపు మార్పులను కలిపి ఆ లిస్టులను తమ కార్యాలయానికి పంపారు అని అన్నారు. ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ, కొంతమంది అభ్యర్థులు మెరిట్ లిస్టులో వెనకబడే ఉండడంతో మెరిట్ లిస్టులో మొదటి స్థానంలో ఉన్న అభ్యర్థులకు కాకుండా రెండవ స్థానంలో ఉన్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలో ఎక్కువ మార్కులు వేసి పోస్టులు భర్తీ చేయాలని దురాలోచనతో డీఈవో వ్యవహరిస్తున్నారు అని అన్నారు. 15 మార్కుల ఇంటర్వ్యూలో కలెక్టర్ తో పాటు డీఈఓ, ఏపీసీ, డైట్ కాలేజీ ప్రిన్సిపల్ సభ్యులుగా ఉండాలి. అయితే డిఇఓ, ఏపీసీ, డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ ఈ మూడు బాధ్యతలు డీఈవో నే నిర్వహిస్తున్నారు అని అన్నారు. కావున నిబంధనలను తుంగలో తొక్కిన డిఈఓపై చర్యలు తీసుకుని ఇంటర్వ్యూ కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగేటట్లుగా చూసి మెరిట్ను కాపాడవలసిందిగా పల్నాడు జిల్లా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ కమిటీ కోరుచున్నది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు మస్తాన్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి దీర్ఘకాలిక కలను సాకారం చేసిన వైయస్ జగన్.

ఆర్టీసీ ప్రైవేటీకరణలో భాగంగా నిర్వీర్యం చేసేందుకు చంద్రబాబు సర్కార్ కుట్ర.
ఆర్టీసీ ఉద్యోగులు ,కార్మికులకు వైయస్ జగన్ అండ.
ఆర్టీసీ ప్రైవేటీకరణను విరమించుకోకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదు.
చంద్రబాబు సర్కార్ పై ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం ధ్వజం.

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ లో అతి పెద్ద సంస్థ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి వైఎస్ జగన్ సర్కార్ ఆర్టిసి ఉద్యోగుల, కార్మికులను ప్రగతి బాట పట్టించి అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి వారిని ఆదుకుందని, ఇది ఆర్టీసీ చరిత్రలో స్వర్ణ యుగమని ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి కొనియాడారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో సోమవారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పనప్పటికీ ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 2020 జనవరి 1న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే కాక, ప్రతి నెల జీతాల కోసం జగన్ సర్కార్ రూ. 360 కోట్లు కేటాయించి వారిని ఆదుకుందని, ఆర్టీసీకి ఉన్న రూ. 8000 కోట్ల అప్పుల్లో రూ. 5000 కోట్లు చెల్లించి, 1500 బస్సులను రీ మోడలింగ్ చేసి ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికుల దీర్ఘకాలిక కలను సాకారం చేసిన మహోన్నత వ్యక్తి జగన్ అని, చంద్రబాబు సర్కార్ వచ్చి రెండేళ్లయినా ఇంకా వైఎస్ జగన్ పాలనను గుర్తుకు తెచ్చుకుంటున్నారని ఆయన విశదీకరించారు. ఆర్టీసీని ప్రైవేట్ పరం చేస్తున్నామని ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ ద్వారా చంద్రబాబు సర్కార్ చెప్పించి ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికుల జీవితాలతో ఆడుకుంటూ ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టిందని ఇది ఆర్టీసీ చరిత్రలో బ్లాక్ డే అని ఆయన ధ్వజమెత్తారు. ఫ్రీ బస్సు వలననే ఆర్టీసీ సంక నాకి పోయిందని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ అంటున్నారని... సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచలేక రాష్ట్రం దివాలా తీసిందని అంటూ రాష్ట్రాన్ని అమ్మేస్తారేమోనని ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. ఆర్టీసీ బస్ స్టేషన్లు డిపోల రూపంలో ఉన్న, ఆర్టీసీకి వెన్నముక్కగా ఉన్న భూములను కడప, కర్నూల్ తో పాటు మరో పది డిపోలను ప్రైవేటు సంస్థలకు 2026 ఫిబ్రవరిలో కట్టబెట్టిందని వాటి విలువ రూ. 6000 కోట్లని ఆయన వివరించారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసేందుకు దానిని ప్రవేటు, కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసేందుకు పగడ్బందీ వ్యూహంతో కుట్రలు చేస్తోందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసేందుకు ఈ-బస్సులను ఆర్టీసీ నిర్వహించాలన్న డిమాండ్లు కాదని ప్రవేట్ సంస్థల ద్వారానే ప్రవేశపెడతామని, కొత్త డీజిల్ బస్సులను సైతం కొనకుండా ప్రభుత్వమే ఆపిందని, గత ఆరు నెలలుగా కాలం చెల్లిన 264 బస్సులను సర్వీసుల నుండి తొలగించిందని, ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 8000 పోస్టులను ప్రభుత్వపరంగా భర్తీ చేయడం లేదని, ఇలాంటి నీచ ఎత్తుగడలతో చంద్రబాబు సర్కార్ ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసేందుకు ఎత్తులు వేస్తూ కుట్రలు పన్నుతోందన్నారు. అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థను కూటమి ప్రభుత్వం దొంగ దెబ్బ తీస్తోందన్నారు. ఆర్టీసీ ప్రైవేటీకరణను వైయస్ జగన్ నాయకత్వంలోని వైఎస్ఆర్సిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు, కార్మికులకు జగనన్న అండగా ఉంటారని ఆయన భరోసా కల్పించారు. ఇప్పటికైనా ఆర్టీసీ ప్రైవేటీకరణను విరమించుకోకపోతే చంద్రబాబు సర్కార్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నేతలు వైయస్సార్ సిపి, బీసీ విభాగం జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, గోటూరు ఎంపీటీసీ సోమల రామకృష్ణారెడ్డి, ఆర్ట్స్ కాలేజీ మాజీ చైర్మన్, వైయస్సార్ సిపి మండల నేత మద్దిక నాగేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ శాంతి ర్యాలీ

ఆరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం

(అరకులోయ ఉదయం న్యూస్)

పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అరకులోయలో శాంతి ర్యాలీ నిర్వహించారు.
స్థానిక వైఎస్సార్ విగ్రహం నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు జరిగిన ఈ ర్యాలీకి ఎమ్మెల్యే రేగం మత్యలింగం, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర నాయకత్వం వహించారు. ఎమ్మెల్యే రేగం మాట్లాడుతూ; కుటమి ప్రభుత్వం దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పార్టీలకతశీగా ప్రజల ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయని, యుద్ధ పరిస్థితులు ఇతర అంతర్జాతీయ కారణాలను చూపుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ. 3 చొప్పున పెంచిందని, అయితే ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఐదు రూపాయల పెంచిందని వారు ఆరోపించారు. ఒక పెట్రోలా కాక నిత్యవసర ధరలు కూడా దారుణంగా పెరిగిపోయాయనీ, ఏపీ సుబద్ర ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో వైఎస్ఆర్సిపి ప్రజల పక్షంగా పోరాటాలు కొనసాగిస్తుందన్నారు . వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. పెట్రోలు ఉత్పత్తులపై జీఎస్టీ, వ్యాట్, పన్నుల రూపంలో ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తోందని, జాతీయ అంతర్జాతీయ ధరల భారాన్ని సామాన్య ప్రజలపై మోపడం అన్యాయమని వారు విమర్శించారు. ప్రభుత్వం పెట్రోలు ధరల విషయంలో తక్షణం చర్య తీసుకోకపోతే తమ పోరాటాలు చేస్తామని జెడ్పి సుభద్ర అన్నారు.

బ్రహ్మంగారిమఠం దేవస్థానం నందలి అన్నప్రసాద శాలను ఆకస్మిక తనిఖీ చేసిన మఠం మేనేజర్ ఈశ్వరాచారి..అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులను నేరుగా అడిగి తెలుసుకుంటున్న మేనేజర్..

నరసరావుపేటలో ఎయిడ్స్ కొవ్వొత్తుల ర్యాలీ

ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, ఉదయం న్యూస్, మే 18:

అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి నరసరావుపేట పాత ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఏపీఎస్ ఏ సి ఎస్, డిశా, డాప్కు సంయుక్త ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ, స్మారక సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కొవ్వొత్తుల ర్యాలీని ప్రారంభించారు. హెచ్ఐవీతో మరణించిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ రోజు మనం వెలిగించిన ప్రతి కొవ్వొత్తి ఎయిడ్స్తో పోరాడి ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకం. అదే సమయంలో హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి మన సంఘీభావానికి గుర్తుఅని అన్నారు. భయం, వివక్ష వల్లే ఈ వ్యాధి పెరుగుతోంది. కానీ వాస్తవాలు చూస్తే భారత దేశంలో 2010 నుంచి 2024 మధ్య కొత్త హెచ్ఐవీ ఇన్ఫెక్షన్లు 48.7% తగ్గాయి. ఎయిడ్స్ సంబంధిత మరణాలు 81 % మేర తగ్గాయని తెలిపారు. ఏపీలో ప్రస్తుతం సుమారు 3.25 లక్షల మంది హెచ్ఐవీతో జీవిస్తున్నారు. వారిలో 2.75 లక్షల మంది ఏఆర్టి చికిత్స పొందుతున్నారు. ఎక్కువమందికి పాజిటివ్ తీవ్రత తగ్గింది, కాబట్టి పరీక్ష చేయించుకోవడానికి, చికిత్స తీసుకోవడానికి వెనుకాడవద్దని పిలుపునిచ్చారు. హెచ్ఐవీ పాజిటివ్లకు గౌరవం, ప్రేమ, ఆదరణ అవసరమని అన్నారు. సమాజం నుంచి వెలివేత వద్దని ఆయన కోరారు. ఎవరైనా సహాయం కోసం 1097 టోల్ఫ్రీ నంబర్ను సంప్రదించాలని, ఏపీఎస్ ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు, కౌన్సెలింగ్, ఏ ఆర్ టి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఎ సి ఎస్ అధికారులు, డి ఎ పి సి యు ప్రోగ్రామ్ మేనేజర్, వైద్యాధికారులు, మున్సిపల్ కమిషనర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పట్టణ పురవీధుల్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ఎయిడ్స్ నివారణపై నినాదాలు చేశారు.

ఈ ఏ పీ సెట్ 2026 ఫలితాలలో స్కాలర్స్ కళాశాల విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు.

ఉదయం న్యూస్ వనపర్తి.

2026 ఇంజనీరింగ్ మరియు అగ్రికల్చర్ ఎంట్రన్స్ పరీక్షలలో స్కాలర్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో కె. తేజ హరిణి 3634 ర్యాంకు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానం పొందడం విశేషం. డి. మహేష్ -- 6257, జి. గాయత్రి -- 8208, అలీషా సాజీ -- 8334, జి. బాంధవి -- 9756, ఎస్. వర్షిత -- 11159, టి. బిందు -- 11519, కే. హరిత రాణి -- 14674, ఎన్. రాంచరణ్ -- 15575, ఎం. ప్రత్యూష -- 15738, సి. మమత -- 15899, ఎన్. చరిత -- 16349, జి. స్పందన -- 16734, డి. పల్లవి -- 17457, వై. జ్ఞానేశ్వరి -- 18926 ర్యాంకులు సాధించి కలశాలకు ఎప్పటిలాగే మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ మరియు ఇంజనీరింగ్ విభాగాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్య సభ్యులు డాక్టర్ పి. జగదీశ్వర్, డాక్టర్ జి. వరప్రసాదరావు, డాక్టర్ ఎల్. సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ బి. నాగేశ్వర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాళ్లు ఏ. శ్రీధర్, బి. మధుసూదన్ గుప్తా, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది శాలువాలు, బొకేలు అందించి ఘనంగా సత్కరించారు.

మర్యాదపూర్వకంగా ఆర్డిఓ ఓబులేసు కలిసిన టిడిపి ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్

హోళగుంద ఉదయం న్యూస్, మే 18:

మండలం సోమవారం పత్తికొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆర్డిఓ బాధ్యతలు స్వీకరించిన ఓబులేసు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబిజి గోవింద్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు
ఈ సందర్భంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ , టిడిపి యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్ , టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మొయిన్ కలిసి ఓబులేసు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు
అనంతరం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ శాలువాతో సత్కరించి, పూలహారంతో ఘనంగా సన్మానించారు
ఈ సందర్భంగా టిడిపి ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని శుభాకాంక్షలు తెలిపారు.

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన... కొత్తపేట ఆర్డిఓ కార్యాలయం వద్ద ప్రజా ఆందోళన

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు కర్నూలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమాలలో భాగంగా కర్నూలు జిల్లా కేంద్రం, కర్నూలు నగరంలోని కొత్తపేట ఆర్డిఓ కార్యాలయం వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయి ప్రజా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక , రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి యస్.వి. విజయ మనోహరి నేతృత్వం వహించారు. ఇంధన ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారం, జీవన వ్యయ సంక్షోభం, రవాణా రంగం మరియు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం వంటి అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ ఆందోళన చేపట్టారు. నిరసన సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆర్డిఓ కార్యాలయం వద్ద చేరి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీవ్ర నినాదాలు చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు వల్ల ప్రతి కుటుంబంపై పడుతున్న భారాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా వినూత్న నిరసన చేపట్టారు. ముఖ్యంగా మోటార్ సైకిళ్లకు తాళ్లు కట్టి వాటిని చేతులతో లాగుతూ ఆందోళన నిర్వహించడం ద్వారా పెరిగిన ఇంధన ధరల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితిని ప్రతీకాత్మకంగా ప్రదర్శించారు. అనంతరం ఆర్డిఓ గారికి వినతిపత్రాన్ని అందజేసి ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ కూటమి టీడీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి పాలన సాగిస్తోందని తీవ్రంగా విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింతగా పెంచడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. రాష్ట్రంలో ఇంధన ధరలు దేశంలోనే అత్యధిక స్థాయికి చేరడం టీడీపీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పెరుగుదల ప్రభావం వాహనదారులకే కాకుండా రైతులు, ఆటో డ్రైవర్లు, లారీ యజమానులు, క్యాబ్ డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలు, విద్యార్థులు వంటి అన్ని వర్గాలపై తీవ్రంగా పడుతోందని వివరించారు.

ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంపు, అన్ లోడింగ్ చేయడం, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతి రోజు ఉదయం 8.00 గంటలకు జిల్లా కలెక్టర్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని సూచించారు. రైస్ మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. హమాలీలకు భోజనం, వైద్య సేవలు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

మైదుకూరు మండలంలోని విత్తన దుకాణాలలో విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీలు

మైదుకూరు ఉదయం ప్రతినిధి

మైదుకూరులోని బద్వేల్ రోడ్డులో గల శ్రీ పవిత్ర సీడ్స్ దుకాణం నందు విజిలెన్స్ మరియు ఇన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా బద్వేల్ రోడ్డులో గల శ్రీ పవిత్ర సీడ్స్ కి సంబంధించిన గోడౌన్ లో సరైన అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన జీలుగ మరియు పిల్లి పెసర విత్తనాలను విజిలెన్స్ అధికారులు సీజ్ చేసి షాప్ యజమాని వారిపై ఈసీ యాక్ట్ 1995 ప్రకారం 6(ఏ) కేసు నమోదు చేయడంజరిగింది. తదుపరి చర్యల నిమిత్తం మండల వ్యవసాయ అధికారి,మైదుకూరు వారిని జాయింట్ కలెక్టర్ ,కడప వారి కోర్టు లో కేసు ఫైల్ చేయవలసింది గా తెలపడం జరిగింది

ప్రైవేట్ టీచర్లను బోధనకు పెట్టారా.. అడ్మిషన్ల కోసం వీధుల్లో తిరగడానికి పెట్టారా..

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ: కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి ఉపాధ్యాయులను బానిసల్లా ఉపయోగిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ మండల్ కార్యదర్శి లతీఫ్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠాలు చెప్పా ల్సిన టీచర్లను అడ్మిషన్లు, ఫీజులు, టార్గెట్ల కోసం ఇంటింటికీ తిప్పడం దారుణమన్నారు. టీచర్లు చదువు చెప్పాలా..? లేక అడ్మిషన్ల కోసం ప్రచారం చేయాలా..? అని ప్రశ్నించారు. కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు టీచర్లకు నెలకు ఇన్ని అడ్మిషన్లు తేవాలంటూ టార్గెట్లు విధిస్తూ, పూర్తి చేయకపోతే జీతాలు నిలిపివేయడం, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం అత్యంత దౌర్జన్యమన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేయించి కనీస గౌరవం కూడా ఇవ్వకపోవడం అమానుషమన్నారు. తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు ఫీజుల పేరుతో దోచుకుంటూ, మరోవైపు టీచర్లను మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ కళ్లముందు జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు ప్రేక్షకపాత్ర వహించడం సిగ్గుచేటన్నారు. యాజమాన్యాలతో కుమ్మక్కై టీచర్ల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరించడం బాధాకరమ న్నారు. వెంటనే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, ముట్టడులు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఐ.టి.ఐ కోర్సులో దరఖాస్తులు ఆహ్వానం

బేతంచర్ల, ఉదయం న్యూస్:

బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ విలేకరులకు ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు ఐ.టి.ఐ కోర్సులో చేరవలసిన వారు ఞఅ.ఖజూ.స్ర్శీజ.అఅ అను వెబ్సైట్లో మే 18 వ తేదీ నుండి జూన్ 30 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సందర్భంగా తెలియజేశారు.

నరసాపురంలో సింజెంటా ఆధ్వర్యంలో 'ఎన్‌కే ఉడాన్' రైతు అవగాహన సదస్సు....

ఉదయం న్యూస్ రుద్రవరం

రుద్రవరం మండలం నరసాపురం గ్రామంలో సింజెంటా సంస్థ ఆధ్వర్యంలో 'ఎన్‌కే ఉడాన్' రైతు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు..వానాకాలం సీజన్‌లో మొక్కజొన్న సాగు చేసే రైతులకు మార్గదర్శకంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాలైన సుమారు 20 గ్రామాల నుంచి 500 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సింజెంటా ఏపీ బిజినెస్ మేనేజర్ వీరమాచినేని రామ్ భూపాల్ మాట్లాడుతూ 'ఎన్‌కే 6802' హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనం ప్రత్యేకతలను వివరించారు. 120 రోజుల పంటకాలం కలిగిన ఈ విత్తనం బలమైన ఈదురు గాలులు, ప్రతికూల వాతా వరణ పరిస్థితులు, నీటి ఎద్దడి, వివిధ తెగుళ్లను సమర్థవంతంగా తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుందని తెలిపారు. గత రెండేళ్లుగా ఈ విత్తనం రైతులకు మంచి లాభాలను అందిస్తున్నదని పేర్కొన్నారు.ఈ విత్తనం ద్వారా అధిక దిగుబడులు సాధించిన ఆదర్శ రైతులను ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలోని అన్నదాత సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ అధినేత హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన 'ఎన్‌కే 6802' విత్తనాలు తమ దుకాణంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఈ వర్షాకాలంలో ఈ విత్తనాన్ని వినియోగించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. విత్తనాల కోసం 9866008198 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింజెంటా సౌత్ ఇండియా డివిజన్ మేనేజర్ జయ్ దీప్ దాస్, సౌత్ ఇండియా మార్కెటింగ్ లీడ్ మహేష్ టెస్సా, అగ్రి కంటెంట్ లీడ్ తిరుమలయ్య, కర్నూలు టెర్రిటరీ మేనేజర్ భరత్ చంద్ర, గుంటూరు టెర్రిటరీ మేనేజర్ సూర్య ప్రభాకర్‌తో పాటు సింజెంటా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు....

ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం దేశానికే గర్వ కారణం.

బద్వేలు ఉదయం ప్రతినిధి



మహానాడు పై తీసుకున్న నిర్ణయం మరోసారి దేశానికి ఆదర్శంగా గర్వకారణంగా నిలిచిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ చరిత్రలో నిలిచిపోయే విధంగా అద్భుతమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందని డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి కొనియాడారు. సోమవారం ఆయన తమ కార్యాలయంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఎంతో ఉత్సాహంగా నిర్వహించే మహానాడు పండుగను దేశ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్పందిస్తూ మహానాడు పండుగను పర్చువల్ పద్ధతిలో నిర్వహించాలనేది తీసుకున్న నిర్ణయం గొప్ప బాధ్యతాయుతమైనదిగా పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ లేని విధంగా ప్రజల ప్రయోజనాలను ముందుగానే ఆలోచిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా నిలిపిన నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం నిజంగా అభినందనీయమైనది. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు మహానుడు అనేది భావోద్వేగపూరిత వేడుక అయినప్పటికీ దేశ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరు స్వాగతించి అభినందించాల్సిన అవసరం ఉంది. 2006 పర్చవల్ పద్ధతిలో మహానాడు నిర్వహణ రెండు రోజులపాటు నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ పొదుపు చర్యల్లో భాగంగా కీలక నిర్ణయం తీసుకున్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్లో ప్రత్యేక స్టేజి ఏర్పాటు చేసి ఆన్లైన్లో మహానాడు నిర్వహణ రాష్ట్రవ్యాప్తంగా 1,845 కస్టర్లలో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనే విధంగా ఎన్టీఆర్ భవన్ నుంచి పాలిట్ బ్యూరో సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొనే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు సాంకేతికతను వినియోగిస్తూ సాంప్రదాయాన్ని కొనసాగించే వినూత్న ఆలోచనతో తెలుగుదేశం పార్టీ మరోసారి దేశానికే మార్గదర్శంగా నిలిచిందని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి అన్నారు.

వేటకు విరామం... సర్కారు సాయం

అమరావతి, మే 18 : ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకారుల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. వేట నిషేధ కాలంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా మత్స్యకారులను ఆదుకునేందుకు అమలు చేస్తోన్న 'మత్స్యకారుల సేవలో' పథకం కింద వరుసగా రెండో ఏడాది ఆర్థిక సాయం అందించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మత్స్యకారుల ఖాతాల్లో జమ చేయనుంది. నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల చేయనున్నారు. ప్రతీ ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు... 61 రోజుల పాటు సముద్రంలో చేపలు పిల్లలు పెట్టే సమయంలో వేటకు విరామం ఉంటుంది. ఈ సమయంలో మత్స్యకారుల జీవనానికి ఇబ్బంది లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది.

రెండేళ్లలోనే రూ.505 కోట్ల సాయం

వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థికసాయం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చింది. హామీ ఇచ్చినట్టుగానే గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్లు సాయం అందించగా... ఈ ఏడాది 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయాన్ని ఇస్తోంది. ఈ ఏడాది లబ్ధిదారు కుటుంబాల సంఖ్య కూడా పెరిగింది. రెండేళ్లలోనే మత్స్యకారుల కుటుంబాలకు వేట నిషేధ సమయంలో రూ.505 కోట్లను సాయంగా అందించింది. గత ప్రభుత్వం మత్స్యకారులకు కేవలం రూ.10 వేల సాయాన్ని మాత్రమే అందించింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ బలహీన వర్గాల సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ సాయాన్ని రూ.20,000 పెంచుతూ ప్రజా ప్రభుత్వం బాసటగా నిలిచింది.

పెట్రోలు, డీజలు పెంపుపై మైదుకూరులో వైసీపీ నేతలు నిరసన

మాజీ శాసనసభ్యులు ఎస్ రఘురామిరెడ్డి

మైదుకూరు ఉదయం ప్రతినిధి

పెట్రోల్, డీజిల్ పెరుగుదలపై రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా మైదుకూరు పట్టణంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్తు కార్యాలయం ఎదుట సోమవారం వైసీపీ నేతలు కార్యకర్తల సమక్షంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. .మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కామెంట్స్. .రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి అబద్దాలకోరు. ప్రజలను మభ్యపెట్టే అధికారంలో కి వచ్చిన చంద్రబాబు లోకేష్ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేద నీ వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, మైదుకూరు మాజీ శాసనసభ్యులు.శెట్టిపల్లి రఘురాం రెడ్డి ఎద్దేవ చేశారు. .లోకేష్ పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డిని ఓడిస్తే పెట్రోల్, డీజల్ ధరలు తగ్గిస్తానన్నారు. . నేడు ఏమైందన్నారు ప్రజలు లోకేష్ మాటలు నమ్మి జగన్ ను ఓడించారు. .ప్రజలు అబద్దాల ప్రభుత్వము అని తెలుసుకున్నారు. ఇద్దరు ముద్దు ముగ్గురు వద్దన్న చంద్రబాబు నేడు ముగ్గురు కి 30 వేలు నలుగురు ఉంటే 40 వేలు ఇస్తా అంటున్నాడు. .ముగ్గురు పిల్లలు ఉన్నవారు ఎన్నికల్లో సైతం పోటీ చేయలేని చట్టం చంద్రబాబు తీసుకొచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు . .రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ జరగడం లేదు. బడ్జెట్లో రాయలసీమకి ఎంత ఖర్చు పెట్టావో చెప్పా లా ని ఆయన డిమాండ్ చేశారు .లెక్కలు చెప్పే ధైర్యం మీకు ఉందా శెట్టిపల్లి రఘురాం రెడ్డి పేర్కొన్నారు . .రైతన్న పరిస్థితి గిట్టుబాటు ధర లేక ఇబ్బందుల్లో ఉంటే పెట్రోలు డీజిల్ ధరలు పెంచితే అన్ని వ్యవసాయ ఖర్చులు పెరుగుతాయని తెలుగుదేశం పార్టీకి తెలియదా అని మాజీ ఎమ్మెల్యే దుయ్యపట్టారు . .ఎరువుల ధరలు పెంచి ఎరువులు కూడా అందుబాటులో లేకుండా చేస్తున్నార నీ ఆయన పేర్కొన్నారు. .యూరియా వాడితే క్యాన్సర్ అంటూ మభ్యపెడుతున్నారు. ప్రజలు బాగా తెలుసుకున్నారు ఏ ఎన్నికలు వచ్చినా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. .పక్కా రాష్ట్రం కర్ణాటకలో పెట్రోల్, డీజిల్ కు మన రాష్ట్రంలో డీజిల్ కు పెట్రోల్ కు తేడా పది రూపాయల గా తేడా ఉందని రఘురామిరెడ్డి పేర్కొన్నారు. .ఇచ్చిన మాట ఏమైందో లోకేష్ బాబు చెప్పాలని ఆయన పేర్కొన్నారు. .పెట్రోల్, డీజిల్ గతంలో ఉన్న రేటుకు తగ్గించి కొనసాగించాలని డిమాండ్ మాజీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి డిమాండ్ చేశారు. .గ్యాస్ ధరలు పెంచారు దానితో హోటల్లో ధరలు కూడా పెరిగాయని ఆయన ఎద్దేవా చేశారు .అబ్బా కొడుకుల అబద్ధాలు విని ప్రజలు మోసపోయి నేడు తెలుసుకున్నారని రఘురాం రెడ్డి పేర్కొన్నారు . .బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి జడ్పీటీసీలు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు.

పాలనలో వేగం దేశవ్యాప్తంగా చర్చ.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

అమరావతిఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న "స్పీడ్ ఆఫ్ గవర్నెన్స్" దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని ముఖ్యమంత్రి చీ. జఫ్ఫుఅఽతీఖుఎఖుఎబ ఛీఖుఅఽబ పేర్కొన్నారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించే దిశగా ప్రతి అధికారి, ప్రతి ఉద్యోగి పని చేయాలని ఆయన సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి నిర్వహించిన భారీ టెలికాన్ఫరెన్స్‌లో సీఎం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కలెక్టర్లు, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో నేరుగా మాట్లాడారు.సుమారు 40 వేల మంది ఉద్యోగులు, సిబ్బంది ఈ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ సేవల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.పనితీరుకు గుర్తింపు సంతృప్తికర సేవలు అందించడంలో టాప్-3 జిల్లాలుగా నెల్లూరు, తూర్పుగోదావరి, పల్నాడు జిల్లాలు నిలిచినట్లు సీఎం వెల్లడించారు. జిల్లాల్లో 80 శాతం మంది అధికారుల పనితీరు బాగుందని అభినందించారు. మంచి పనితీరు కనబరిచిన వారిని గుర్తించి గౌరవిస్తామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కాకినాడ జిల్లాకు చెందిన గృహ నిర్మాణ శాఖ ఉద్యోగి నేరుగా ముఖ్యమంత్రితో మాట్లాడి కొన్ని సూచనలు చేశారు. ఆ సూచనలను ప్రశంసించిన సీఎం, వాటిని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయి ఉద్యోగులకు నేరుగా సీఎంతో మాట్లాడే అవకాశం కల్పించడం పట్ల పలువురు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వంపై నమ్మకం పెరిగింది"

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. "విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. అందరి సహకారంతోనే బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కింది" అని అన్నారు.2047 స్వర్ణాంధ్ర లక్ష్యంగా ప్రభుత్వం పది సూత్రాలను అమలు చేస్తోందని తెలిపారు. గత 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, 24 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని వెల్లడించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్,ూవీజూ వంటి కీలక ప్రాజెక్టులు రాష్ట్రానికి రావడం గర్వకారణమన్నారు.ఇచ్చి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందని సీఎం తెలిపారు. ఈ ప్రాజెక్టుతో పుట్టపర్తి-బెంగళూరు ప్రాంతం ఎయిరోస్పేస్ హబ్‌గా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అన్ని స్థాయిల్లో కనిపించాలి. చిన్న సమస్యలైనా వెంటనే స్పందించి పరిష్కరించాలి. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలిగేలా పని చేయాలి" అని అధికారులకు సూచించారు.అర్జీల పరిష్కారంపై స్పెషల్ ఫోకస్

ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం ఆదేశించారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలుగా విభజించి వేగంగా పరిష్కరించాలని చెప్పారు. నెల్లూరు కలెక్టర్ చేపట్టిన ప్రజా పర్యటనల విధానాన్ని అన్ని నియోజకవర్గాల్లో అమలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.అవినీతి ఎక్కడా కనిపించకుండా పారదర్శక పాలన ఉండాలని స్పష్టం చేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రభావం చూపే విధంగా పాలన సాగించాలని అధికారులకు సూచించారు.

పదోన్నతిపై వెళుతున్న ఉద్యోగికి కు ఘన సన్మానం

సి.బెళగల్, మే 18 (ఉదయం న్యూస్):

మండల కేంద్రంలోని సి.బెళగల్ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసి పదోన్నతిపై వెళుతున్న ఉద్యోగులకు సోమవారం ఘన సన్మానం నిర్వహించారు. సి.బెళగల్ తహసీల్దార్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉద్యోగులను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు ఉద్యోగ జీవితంలో సహజమని తెలిపారు. ప్రతి ఉద్యోగి ప్రజలు, రైతులతో మమేకమై కుటుంబ సభ్యుల్లా వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిజాయితీగా సేవలు అందించిన ఉద్యోగులను ప్రజలు ఎప్పటికీ గుండెల్లో పెట్టుకుంటారని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

సి.బెళగల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణ పత్తికొండ ఆర్‌డీఓ కార్యాలయంలో డీఓఎస్ఓగా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న పద్మజ సి.బెళగల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓగా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఉద్యోగులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తముడు, ఆర్ఐ తరుణ్, రీసర్వే డీటీ వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడి ఆలోచనలకే జాతీయ గౌరవం..

సాధారణ బయోగ్రఫీ కాదు.. భావజాలానికి అక్షర రూపంఒక వ్యక్తి జీవిత చరిత్ర అంటే సాధారణంగా ఆయన పుట్టుక, కుటుంబ నేపథ్యం, విద్యాభ్యాసం, రాజకీయ లేదా సామాజిక ప్రయాణం వంటి అంశాలను ప్రస్తావించడం ఆనవాయితీ. సామాన్యుడి నుంచి అసామాన్యుడి వరకు ఇదే పద్ధతి అనుసరిస్తారు. అయితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చీ. జఫ్ఫుఅఽతీఖుఎఖుఎబ ఛీఖుఅఽబ జీవిత ప్రయాణాన్ని విశ్లేషించే క్రమంలో మాత్రం రచయితలు ఒక ప్రత్యేక కోణాన్ని ఆవిష్కరిస్తున్నారు.ప్రపంచ దార్శనిక నాయకుడిగా గుర్తింపు పొందిన చంద్రబాబు విషయంలో ఆయన వ్యక్తిగత జీవితం కంటే, సమాజం కోసం రూపొందించిన ఆలోచనలు, పాలనా విధానాలు, సాంకేతికత ఆధారిత దృష్టికోణం, భవిష్యత్ తరాలకు ఇచ్చిన అభివృద్ధి దిశే అసలు జీవిత చరిత్రగా నిలుస్తున్నాయి. ఈ ప్రత్యేకతను గుర్తించిన దేశవ్యాప్తంగా పేరెన్నికగన్న దీశీశీఏ జఫ్ఫుఅఅవశ్రీ సంస్థ "చంద్రబాబు శ.ూా" పుస్తకాన్ని "బెస్ట్ పొలిటికల్ బయోగ్రఫీ బుక్"గా ఎంపిక చేసి ప్రతిష్ఠాత్మక "ఆథర్ ఇంక్ వెల్ అవార్డు"ను ప్రదానం చేసింది.డెహ్రాడూన్‌లో ఘనంగా అవార్డు ప్రదానం

ఉత్తరాఖండ్ రాజధాని ణవష్ఠతీఖుఎబఅ లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును రచయిత డాక్టర్ శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ అందుకున్నారు. ప్రముఖ విద్యావేత్త, నవలా రచయిత్రి ూశ్రీశీఏ ఖుంం +బజ్ఞ్ఖ చీఅఎశీస్ర్ఖఅ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం రచయితకు మరింత ఆనందాన్ని కలిగించిందిదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన రచయితలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే దక్షిణ భారతదేశం నుంచి ఈ అవార్డుకు ఎంపికైన ఏకైక పుస్తకం "చంద్రబాబు శ.ూా" కావడం విశేషంగా నిలిచింది. అంతేకాకుండా రాజకీయ రంగానికి సంబంధించిన పుస్తకాల విభాగంలో ఈ అవార్డును అందుకున్న తొలి గ్రంథం ఇదేనని నిర్వాహకులు వెల్లడించడం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది.'చంద్రబాబు శ.ూా'పై రచయితల ఆసక్తి

అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రచయితలు, విద్యావేత్తలు "చంద్రబాబు శ.ూా" పుస్తకం గురించి ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడం విశేషంగా మారింది. సాధారణ రాజకీయ బయోగ్రఫీలకు భిన్నంగా ఈ పుస్తకం ఉండటమే అందరి దృష్టిని ఆకర్షించింది.చంద్రబాబును కేవలం రాజకీయ నాయకుడిగా కాకుండా, ఒక భావజాల దార్శనికుడిగా, భవిష్యత్ సమాజాన్ని ముందుగానే ఊహించి నిర్ణయాలు తీసుకునే నాయకుడిగా పుస్తకంలో విశ్లేషించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ముఖ్యంగా సాంకేతికత వినియోగం, పాలనా సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పన వంటి అంశాలను విస్తృతంగా చర్చించడం పుస్తకానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చింది.

"ఐ రెడ్ ఇట్" అన్న అలోక్ దాస్ గుప్తా

అవార్డు స్వీకరణ అనంతరం రచయిత డాక్టర్ శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ తన అనుభూతిని పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అవార్డు ప్రదానం సందర్భంగా ముఖ్య అతిథి అలోక్ దాస్ గుప్తా నియోగి "ఐ రెడ్ ఇట్" అంటూ పుస్తకాన్ని చదివినట్లు చెప్పడం తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిగా భావిస్తున్నట్లు తెలిపారు.

"అది నాకు అవార్డు కంటే మిన్నైన ప్రశంస. ఒక ప్రముఖ రచయిత్రి స్వయంగా పుస్తకాన్ని చదివి అభినందించడం రచయితగా నాకు గొప్ప గౌరవం" అని శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు.

పాత్రికేయ అనుభవం నుంచి పుట్టిన ఆలోచన

ఈ పుస్తక రచనకు ప్రేరణ ఏమిటన్న ప్రశ్నకు స్పందించిన రచయిత, తాను మూడున్నర దశాబ్దాలకు పైగా పాత్రికేయుడిగా పనిచేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వాల పనితీరు, పాలకుల నిర్ణయాలు ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై చూపే ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించడం తన వృత్తి జీవితంలో భాగమైందన్నారు.ఆ క్రమంలో చంద్రబాబు ఆలోచనా విధానం, అభివృద్ధి దిశగా తీసుకున్న నిర్ణయాలు, భావితరాలపై చూపిన దృష్టి తనను ఎంతగానో ఆకర్షించాయని చెప్పారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుతో సుదీర్ఘ భావజాల అనుబంధం కలిగిన డాక్టర్ రామనాథ్ వెలమాటి పంచిన సమాచారం ఆధారంగా "చంద్రబాబు శ.ూా" పుస్తకాన్ని రచించినట్లు వెల్లడించారు.రాజకీయ నాయకుడిగా కాదు.. దార్శనికుడిగా చూడాలిచంద్రబాబు వంటి నాయకుడిని కేవలం రాజకీయ కోణంలో మాత్రమే చూడకూడదని రచయిత అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి, సాంకేతిక పురోగతి, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలపై ఆయన నిర్ణయాలు ఎలా ప్రభావం చూపించాయో విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు.సమాజం వేగంగా మారుతున్న ఈ కాలంలో భవిష్యత్ తరాలకు బంగారు భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో పని చేసే నాయకుడి ఆలోచనలే అసలు బయోగ్రఫీగా నిలుస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. అదే భావనతో "చంద్రబాబు శ.ూా" పుస్తకాన్ని రచించినట్లు తెలిపారు.

ఇంట్లోనే ఉగ్గు తయారు చేయండిలా..

మార్కెట్లో పిల్లల కోసం ఎన్నో రకాల ఉగ్గు ఉన్నాయి. ఇవి చాలా టేస్టీగా ఉంటాయి. కారణం ఇందులో ఎక్కువ శాతం చక్కెర ఉంటుంది. అయితే, పిల్లలకి వీటిని తినిపించడం వల్ల చిన్న తనం నుంచే వారికి మనకి తెలియకుండానే చక్కెర తినిపించినవారవుతాం. దీనిలో పోషకాల సంగతి పక్కన పెడితే ఈ ఉగ్గు కారణంగా ఎన్నో సమస్యలు వస్తాయి. అలా కాకుండా మనమే ఇంట్లోనే ఉగ్గుని తయారు చేయొచ్చు. ఎలానో తెలుసుకోండి.

మార్కెట్లో దొరికే ఉగ్గు.. ముందుగా చెప్పుకున్నట్లుగా మార్కెట్లో దొరికే ఉగ్గులో చాలా వరకూ పంచదార ఉంటుంది. దీంతో పిల్లలకి అధిక బరువు, మలబద్ధకం, దంతాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, మీరే చక్కగా ఉగ్గు తయారు చేయొచ్చు. అదెలాగో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. ముందుగా ఓ కప్పు మిక్స్డ్ గ్రెయిన్స్ తీసుకోండి. ఇందులో గోధుమలు, బియ్యం, బార్లీ, రాగులు ఉండేలా చూసుకోండి. వీటితో పాటు పప్పులు.. అందులో పొట్టుతో ఉండేలా చూసుకోండి. పెసలు, మినపప్పు, ఎర కందిపప్పు అన్నీ పొట్టుతో కలిపి అరకప్పు తీసుకోండి. వీలైతే వీటిని స్ప్రౌట్స్‌లా చేసి తీసుకుంటే మరీ మంచిది.

తయారీ విధానం.. ముందుగా ఈ పదార్థాలన్నీ కలిపి డ్రై రోస్ట్ చేయాలి. మెత్తని పిండిలా చేయాలి. ఈ పిండిని మొత్తం గాలి చొరబడని కంటెయినర్‌లో వేసి స్టోర్ చేయండి. ఇప్పుడు ఉగ్గు చేయాలనుకున్నప్పుడు ఓ గిన్నె తీసుకుని అందులో కొద్దిగా నెయ్యి వేసి పిండి వేసి రోస్ట్ చేయాలి. అందులోనే ఓ స్పూన్ పల్లీల పొడి, నువ్వుల పొడి వేసి నీరు పోసి ఉడికించాలి. మీకు ఇష్టమనుకుంటే అందులోనే పండ్లు కూడా వేయొచ్చు. అంతే చక్కని ఉగ్గు రెడీ.

పప్పులతో ప్రయోజనాలు.. పప్పులు అనే శక్తికి మారుపేరు అని చెప్పొచ్చు. పిల్లలు తల్లిపాలు మానేసి నప్పుడు పిల్లలకి కావాల్సిన శక్తి ఈ పప్పులు అందిస్తాయి. కారణం ఇందులో ప్రోటీన్స్, ఐరన్, విట మిన్స్, ఖనిజాలు, బయోయాక్టివ్ పదార్థాలు ఉండడమే.

తృణధాన్యాల ప్రయోజనాలు.. ఇక హోల్ గ్రెయిన్స్‌లో ఫైబర్, బి విటమిన్స్, జింక్, మెగ్నీషియం, మాంగనీస్‌లు ఉంటాయి. ఫైబర్ పిల్లల జీర్ణ వ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. జింక్, మెగ్నీషియంలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. మాంగనీస్ పెరుగుదల, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి హెల్ప్ చేస్తాయి.

5 లక్షణాలు ఉంటే కిడ్నీ ప్రాబ్లమ్స్ ఉన్నట్లేనట..

మన బాడీలో కిడ్నీలు చాలా కీ రోల్ పోషిస్తాయి. వీటిని జాగ్రత్తగా కాపాడుకోవడం చాలా ముఖ్యం. అయితే, కొన్ని చిన్న చిన్న లక్షణాలను మనం అస్సలు పట్టించుకోం. కానీ, అలాంటివే పెద్ద సమస్యలుగా మారతాయి. ఈ నేపథ్యంలోనే కిడ్నీ సమస్యల్ని మనం ముందుగా కాకుండా చాలా ఆలస్యంగా తెలుసుకుంటాం. ఈ కారణంగా చిన్న ప్రాబ్లమ్ కాస్తా డయాలసిస్, కిడ్నీ ఫెయిల్యూర్ వరకూ వెళ్తుంది.

కిడ్నీల ఆరోగ్యం.. మన బాడీలో కిడ్నీలు ఎన్నో పనులు నిర్వహిస్తుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేసి బాడీలోని ఇతర ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ని బ్యాలెన్స్ చేయడానికి ద్రవ వ్యర్థాలను తొలగించడానికి హెల్ప్ చేస్తాయి. అలాంటి కిడ్నీలను జాగ్రత్తగా చూసుకోవాలి. కిడ్నీ సమస్యలు ఉంటే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గుర్తించడం చాలా ముఖ్యం. అలాంటి లక్షణాలు ఏంటో తెలుసుకోండి.

ఆకలి లేకపోవడం.. కిడ్నీ సమస్యలు ఉన్నప్పుడు, అవి సరిగ్గా పనిచేయనప్పుడు ఆకలి సరిగా ఉండదు. ఇది చాలా అధ్యయనాలు వెల్లడించాయి. కిడ్నీ సమస్యలు ఉన్నప్పుడు ఆకలిగా అనిపించదు. కాబట్టి, ఈ లక్షణాన్ని నిర్లక్ష్యం చేయొద్దు.

చర్మంపై దురద.. చర్మంపై దురద అనేది అనేక కారణాల వల్ల వస్తుంది. అయితే, కిడ్నీ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ సమస్య ఉంటుంది. దీనిని కూడా గమనించాలి.

నిద్రలేమి.. మనకి హాయిగా నిద్ర పడుతుంటే శరీరంలో ఎలాంటి సమస్యలు లేనట్టే. కిడ్నీ సమస్యలు ఉంటే రాత్రి పూట సరిగ్గా నిద్రపట్టదు. మెలకువ వస్తుంటుంది. పగటి పూట ఎక్కువగా నిద్ర వస్తుంటుంది. కిడ్నీ సమస్యలు ఉంటే బాడీ పెయిన్స్, చిన్న పనికే అలసట వస్తుంటుంది. ఈ సమస్యలకి రెస్ట్ తీసుకుంటే సరిపోతుంది. బాడీ ఎప్పుడు అలసిపోతుంటే దానికి కిడ్నీ సమస్యలు కూడా ఓ కారణమవ్వొచ్చు.

మూత్రంలో మార్పు.. మూత్రంలో వచ్చే మార్పులని కూడా కిడ్నీ సమస్యల్ని గుర్తించొచ్చు. మూత్రం రంగులో మార్పు, వాసన చూసి కిడ్నీ సమస్యల్ని గుర్తించొచ్చు. ఇంతకు ముందు ఉన్నట్లుగా కాకుండా ముదురు రంగులో కాస్తా వాసన వస్తుంటే కిడ్నీల్లో ఏదో సమస్య ప్రారంభమైందని గుర్తించొచ్చు.

వీటిని గమనించండి.. అయితే, ఈ లక్షణాలన్నీ వేర్వేరు సమస్యల కారణంగా కూడా ఉండొచ్చు. కానీ, మీకు ఇలాంటి లక్షణాలన్నీ గమనిస్తే ముందుగా డాక్టర్స్‌ని సంప్రదిస్తే వారు మిమ్మల్ని పరీక్షించి ఏ సమస్య ఉందో క్లియర్‌గా చెప్పి సమస్య ముదరకుండా ఉంటుంది. కాబట్టి ముందుగానే డాక్టర్స్‌ని సంప్రదించండి.

పిండికి పురుగు పట్టకుండా ఉండాలంటే ఇలా చేయండి..

మనలో చాలా మంది పిండి తీసుకొచ్చి పెడతారు. అయితే, ఆ పిండికి పురుగు పట్టకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. గోధుమపిండి, శనగ పిండి, జొన్న పిండి ఇలా చాలా పిండి పదార్థాలను మనం వంటలకి వాడతాం. ఇలా పిండి తీసుకొచ్చినప్పుడు కొన్ని రోజులకి అందులో పురుగులు పడుతుంటాయి. వాటిని అలానే వాడలేం. అందుకే, వాటిని వండే ముందు ప్రతి సారి శుభ్రం చేసి వాడుకోవాలి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

జల్లెడ పట్టాలి..ముందుగా పిండిని వాడేటప్పుడు కచ్చితంగా జల్లెడ పట్టాలి. చిన్న సైజ్ ఉన్న జల్లెడతో జల్లించాలి. అప్పుడే అందులో ఉన్న కీటకాలు అన్ని పోతాయి. కాబట్టి, కచ్చితంగా జల్లెడ పెట్టాలి.

ఎండలో పెట్టడం.. మీరు ఈ పిండి పదార్థాలను ఎండలో పెట్టాలి. అప్పుడే అందులోనే చాలా పురుగులు బయటికొచ్చేస్తాయి. అయితే, వీటిని బయట పెట్టినప్పుడు ఎలాంటి క్రిములు రాకుండా చూసుకోవాలి.

ఫ్రిజ్‌లో.. మనం వాడే పిండిని ఎంత కావాలో తీసుకుని మిగతా పిండిని గాలి చొరబడని బ్యాగ్స్, డబ్బాల్లో పెట్టి ఫ్రీజర్‌లో పెట్టండి. దీని వల్ల అందులోకి పురుగు పట్టకుండా ఉంటాయి. అందులో పురుగులు ఉన్నా చనిపోతాయి. దీనిని జల్లెడ పడితే ఆ పురుగులు బయటికొచ్చేస్తాయి. పిండిని ఎప్పుడు గాలి చొరబడని డబ్బాలో పెట్టి స్టోర్ చేయాలి. అందులో బిర్యానీ ఆకులు, లవంగాలు పెట్టి స్టోర్ పెట్టొచ్చు.అదే విధంగా, ఎప్పటికప్పుడు అందులో వంట గదిలోని షెల్ఫ్‌లను క్లీన్ చేయండి.ఆఫర్‌లో వస్తుంది కదా అని ఎక్కువగా కొనకుండా తక్కువగా కొని వాడండి. ఎక్కువ రోజులు వాడకపోతే ఫ్రిజ్‌లో స్టోర్ చేయండి.

నిద్రపోతూ కూడా.. బరువు తగ్గొచ్చు..!

వ్యాయమం చేసి చెమటి చిందించి, కఠినమైన డైట్ ఫాలో అవుతూ, కేలరీలు తక్కువగా తీసుకుంటే మాత్రమే బరువు తగ్గుతామని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అయితే, ప్రశాంతంగా నిద్రపోతూ కూడా బరువు తగ్గొచ్చని నిపుణులు అంటున్నారు. వెయిట్ లాస్ అవ్వడానికి హెల్తీ లైఫ్ స్టైల్, వ్యాయామం వంటి పద్ధతులు సహాయపడినప్పటికీ... శరీరంలోని అదనపు కొవ్వు కరిగించడానికి నిద్ర కూడా తోడ్పడుతుందని నిపుణులు అధ్యయనాలు సూచిస్తున్నారు.

సాల్క్ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం ఇది స్పష్టమైంది. ఈ అధ్యయనంలో శాస్త్రవేత్తలు.. రోజుకు 14 గంటలు మేల్కొనే వ్యక్తులను 11 గంటలు మాత్రమే నిద్రపోవాలని సలహా ఇచ్చారు. 16 వారాల తర్వాత, వీ బరువులో 4 శాతం తగ్గినట్లు గుర్తించారు.

రాత్రిపూట.. తిండికి బాయ్ చెప్పొచ్చు.. మీరు పనిలో పడి, ఫ్రెండ్స్‌తో మాట్లాడుతూ అర్ధరాత్రి వరకూ మెలకువగా ఉంటున్నారా..? ఈ అలవాటు మీ సిర్కాడియన్ రిథమ్ లేదా శరీర - గడియారానికి భంగం కలిగిస్తుంది. ఇది, మన ఆకలి పెంచే గ్రెలిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం జరిపిన ఒక అధ్యయనంలో ఇది తేలింది. ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకూ నిద్రపోయే వారు రాత్రి 11 నుండి ఉదయం 8 గంటల వరకు నిద్రపోయే సబ్జెక్ట్స్ కంటే 550 కేలరీలు ఎక్కువగా తీసుకుంటున్నట్లు గుర్తించారు.

నిద్రపోతున్నప్పుడు క్యాలరీలు బర్న్ అవుతాయి.. మన నిద్రలోనూ శరీరం శక్తిని ఖర్చు చేస్తుంది, కేలరీలను బర్న్ చేస్తుంది. నిద్రలో, ఒక వ్యక్తి గంటకు 65 కేలరీలు బర్న్ చేస్తాడు. అంటే 8 గంటల నిద్రలో 500కి పైగా కేలరీలు బర్న్ అవుతాయి. మీరు ఆ సమయాన్ని టీవీ చూస్తూ గడిపినట్లయితే, మీరు దాదాపు అదే మొత్తంలో కేలరీలు బర్న్ అవుతాయి. కానీ అలసిపోయిన్లు, శక్తి తగ్గినట్లు అనిపిస్తూ ఉంటుంది. చికాగో విశ్వవిద్యాలయం అధ్యయనం ప్రకారం, ప్రజలు బాగా విశ్రాంతి తీసుకుంటే కొవ్వు తగ్గుతుంది. బాగా షాప్ చేస్తారు, తక్కువ తింటారు.. ఒబేసిటీ ఆనే మ్యాగజైన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, షాపింగ్‌కు వెళ్లినప్పుడు..

తక్కువ సేపు నిద్రపోయిన వారు.. ఎక్కువసేపు నిద్రపోయిన వారి కంటే.. 1300 ఎక్స్‌ట్రా కేలరీ ఫుడ్స్ కొన్నట్లు గుర్తించింది. ఇదొక్కటే కాదు, బాగా విశ్రాంతి తీసుకునే వ్యక్తులు తక్కువ నిద్రపోయే సబ్జెక్టుల కంటే కనీసం 35 కేలరీలు తక్కువగా ఉండే చిన్న పోర్షన్ పరిమాణాలను తినాలని ఎంచుకున్నారని మరొక ఆసక్తికరమైన పరిశోధన సూచించింది.

ఒత్తిడి తగ్గుతుంది.. ప్రశాంతమైన నిద్ర.. నిద్ర మీ వెంట్రోమీడియల్ ప్రిఫ్రంటల్ కార్టెక్స్‌ను నియంత్రించడానికి సహాయపడుతుంది. ఇది మీ ఒత్తిడి తగ్గించడానికి, మెదడు పనితీరు మెరుగుపరచడానికి సహాయపడుతుంది. హార్వర్డ్ మెడికల్ స్కూల్ నేతృత్వంలోని పరిశోధన ప్రకారం, నిద్ర లేమి ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్‌ను ప్రేరేపిస్తుంది, ఇది నేరుగా మన కొవ్వు నిల్వను పెంచుతుంది, ఇది అధిక బరువుకు కారణం అవుతుంది.

బరువు తగ్గడానికి ఏది మంచిది..



వాకింగ్, యోగా.. బరువు తగ్గడానికి ఏది మంచిది.. వర్కౌట్ చేయడం ఇష్టం లేని వారు ఈజీగా చేసే వర్కౌట్స్‌లో వాకింగ్, యోగా కూడా ఉన్నాయి. వీటి వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఈ రెండింటిలో బరువు తగ్గడానికి ఏది హెల్ప్ చేస్తాయో వారి ప్రాధాన్యతలు, ఫిట్‌నెస్ స్థాయిలు, మొత్తం గోల్స్‌తో సహా వివిధ అంశాలపై ఆధారపడి ఉంటాయి.

వాకింగ్.. వాకింగ్ అనేది చాలా ఈజీగా చేసే వర్కౌట్. ఇది హృదయ స్పందన రేటుని పెంచే మంచి ఏరోబిక్ వర్కౌట్, దీని వల్ల కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గడానికి ఇది హెల్ప్ చేస్తుంది. బరువు తగ్గేందుకు బ్రిస్క్ వాకింగ్ ఎఫెక్టివ్‌గా ఉంటుంది. ఇది అన్ని వయసుల వారికి చాలా మంచిది. ఆరుబయట నడిస్తే రీఫ్రెషింగ్‌గా ఉంటుంది. మానసికంగా చాలా మంచిది. ఒత్తిడి తగ్గుతుంది. దీంతో బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.



యోగాతో బెనిఫిట్స్... బరువు తగ్గడంలో యోగా హెల్ప్ చేస్తుంది. అనేక భంగిమలు, శ్వాస పద్ధతులు సంపూర్ణంగా హెల్ప్ చేస్తాయి. ఇది బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఒత్తిడిని తగ్గిస్తాయి. మంచి ఆసనాలు బలాన్ని పెంచి హృదయ స్పందన రేటుని పెంచుతాయి. కేలరీలను బర్న్ చేస్తాయి. బరువు తగ్గుతుంది.

ఏది ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది. కేలరీలను బర్న్ చేసే యోగా ఎక్కువ కేలరీలని బర్న్ చేస్తుంది. ఫిట్‌నెస్‌కి యోగా హెల్ప్ చేస్తుంది. దీని వల్ల బలం, ఫ్లెక్సిబిలిటీ, బ్యాలెన్స్‌ని పెంచుతుంది. బరువు తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి.

కండర ద్రవ్యరాశి పెరిగేకొద్దీ, శరీర జీవక్రియ పెరుగుతుంది. ఇది విశ్రాంతి సమయంలో కూడా క్యాలరీలు బర్న్ చేస్తాయి. వివిధ పోశ్చర్‌లలో కండరాల ఎంగేజ్ అయి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి.

ఎక్కువగా ఏం పనిచేస్తుంది.. అయితే, లాంగ్ రన్‌లో వాకింగ్ రోజువారీ ఫిట్‌నెస్ జర్నీలో హెల్ప్ చేస్తుంది. అయితే, యోగా ఆసనాలు, ధ్యానం మనస్సు, శరీరం సరిగ్గా స్పందించేలా చేస్తుంది. ఎక్కువ రోజులు యోగా చేస్తే చాలా లాభాలు ఉంటాయి. ఈ రెండూ కూడా బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి. మన శరీరానికి ఏది మంచిదో తెలుసుకుని ఆచరించడం వల్ల బెనిఫిట్స్ ఉంటాయి.

ప్లే ఆఫ్స్‌కు ఆర్సీబీ..

పంజాబ్‌కు వరుసగా ఆరో ఓటమి

ధర్మశాల: ఐపీఎల్ 2026లో ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 23 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 223 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన పంజాబ్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 199 పరుగులు చేసింది. శశాంక్ సింగ్ 56, స్టాయినిస్ 37, కనోలి 37, సూర్యాంశ్ 35 రన్స్ చేశారు. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ 2, సలామ్ దార్ 3 వికెట్లు పడగొట్టారు. హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ, రొమారియో షెఫర్డ్ తలో వికెట్ తీశారు. వరుసగా ఆరో ఓటమి చవిచూసిన పంజాబ్ ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. ఇప్పటివరకు 13 మ్యాచ్‌లు ఆడి 13 పాయింట్లతో ఉన్న పంజాబ్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిచినా ముందంజ వేస్తుందని కచ్చితంగా చెప్పలేం.తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. ఓపెనర్ జాకబ్ బెతెల్ (11) నిరాశపర్చినా.. వెంకటేశ్ అయ్యర్ (73; 40 బంతులలో 8 ఫోర్లు, 4 సిక్స్‌లు), విరాట్ కోహ్లీ (58; 37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు. దేవ్‌దత్ పడిక్కల్ (45; 25 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), టిమ్ డేవిడ్ (28; 12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపులు మెరిపించారు. పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ 2, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

రాజస్థాన్ రాయల్స్‌కు హ్యాట్రిక్ ఓటమి

దిల్లీ ప్లేఆఫ్స్ ఆశలు సజీవం

దిల్లీ: ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్‌కు హ్యాట్రిక్ ఓటమి. రియాన్ పరాగ్ సేనపై దిల్లీ క్యాపిటల్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 8 వికెట్ల నష్టానికి 193 పరుగులు చేసింది. ఈ టార్గెట్‌ని దిల్లీ 19.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కేఎల్ రాహుల్ (56; 42 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), అభిషేక్ పొరెల్ (51; 21 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) శుభారంభం అందించారు. అక్షర్ పటేల్ (34; 18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), అశుతోష్ శర్మ (18; 5 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) జట్టును విజయతీరాలకు చేర్చారు. ట్రిస్టన్ స్టబ్స్ (4), డేవిడ్ మిల్లర్ (9), సాహిల్ పరాఖ్ (9) నిరాశపర్చారు. రాజస్థాన్ బౌలర్లలో ఆర్చర్ 2, బ్రిజేష్ శర్మ 2, డాసున్ శనక ఒక వికెట్ తీశారు. రాజస్థాన్ బ్యాటర్లలో రియాన్ పరాగ్ (51; 26 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లు), ధ్రువ్ జురెల్ (53; 40 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ శతకాలతో మెరిశారు. వైభవ్ సూర్యవంశీ (46; 21 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించాడు. యశస్వి జైస్వాల్ (12) తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు. దిల్లీ బౌలర్లలో స్టార్క్ 4, ఎంగిడి 2, మాధమ్ తివారీ 2 వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో 12 పాయింట్లకు చేరుకున్న దిల్లీ సాంకేతికంగా ఇంకా ప్లే ఆఫ్స్ రేసులో ఉంది. లీగ్ దశలో మరో మ్యాచ్ ఆడాల్సింది. ప్రస్తుతం 12 పాయింట్లతో ఉన్న రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే తమ చివరి రెండు మ్యాచ్‌ల్లో తప్పక గెలవాలి. ఇతర జట్ల ఫలితాలు కూడా కలిసొస్తేనే రాజస్థాన్ ముందంజ వేస్తుంది.



గ్లామరస్ లుక్‌లో నయనతార

లేడీ సూపర్ స్టార్ నయనతార గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. కోలీవుడ్ చిత్రాల ద్వారా కెరీర్ ప్రారంభించిన ఈమె ఆ తర్వాత తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి రెండు భాషల్లోనూ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఇప్పటికీ కూడా నయన్ వరుస సినిమాలతో బిజీగా ఉంటూ తిరుగులేని నటిగా కెరీర్‌ను కొనసాగిస్తోంది. ప్రస్తుతం తమిళ్, తెలుగు చిత్రాలతో పాటు హిందీ సినిమాల్లో కూడా నటిస్తోంది. వయసు పెరిగినా నయనతార అందంలో మాత్రం ఏమాత్రం తగ్గుదల కనిపించడం లేదు. కుర్ర హీరోయిన్లకు పోటీగా గ్లామర్‌ను మెయింటైన్ చేస్తూనే అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అందుకే ఈమెకు వరుసగా క్రేజీ ప్రాజెక్ట్‌లలో అవకాశాలు దక్కుతున్నాయి. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటూ అప్పుడప్పుడు తనకు సంబంధించిన ఫోటోలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. తాజాగా నయన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలను షేర్ చేసింది. వాటిలో వైట్ అండ్ బ్లాక్ కాంబినేషన్‌లో ఉన్న స్లీవ్‌లెస్ డ్రెస్ ధరించి స్టైలిష్ లుక్‌లో కనిపించింది. హెయిర్‌ను అందంగా ముడివేసుకొని ఇచ్చిన పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మొత్తంగా ఈ ఫోటోలలో నయన్ స్టైలిష్ అండ్ గ్లామరస్ లుక్‌లో కనిపించడంతో ప్రస్తుతం ఆ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

మానసికంగా ఎదురుదెబ్బ తిన్నా

'మహానటి' సినిమాతో యావత్ భారతదేశాన్ని తన నటనతో మంత్రముగ్ధులను చేసి జాతీయ అవార్డు గెలుచుకున్న నటి కీర్తి సురేష్ ఆ తర్వాత ఎన్నో చిత్రాల్లో నటించింది. కెరీర్ తొలినాళ్లలో కాస్త బొద్దుగా ఉన్న కీర్తి.. ఇటీవల కొంత జీరో సైజ్ లుక్‌లో మారిపోయింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే గత కొంతకాలంగా ఆమె లుక్‌పై సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ నడుస్తోంది. బొద్దుగా ఉన్న కీర్తి ఒక్కసారిగా జీరో సైజ్ లుక్‌లోకి మారడంతో.. ఆమె అందం కోసం లైపోసక్షన్, బేరియాట్రిక్ వంటి సర్జరీలు చేయించుకుందంటూ నెట్టింట పుకార్లు షికార్లు చేశాయి. ఈ రూమర్లపై ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న కీర్తి, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టి ట్రోలర్ల నోళ్లు మూయించింది. తన బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ వెనుక ఉన్న అసలైన కష్టాన్ని, కన్నీళ్లను ప్రపంచానికి పరిచయం చేసింది. తాను బరువు తగ్గడం వెనుక ఉన్న కష్టాన్ని వివరిస్తూ, 2018లో 'మహానటి' సినిమా తర్వాత హై-ప్రోటీన్, లో-కార్బ్ ఫుడ్‌తో పాటు విపరీతమైన వర్కవుట్స్ హెచ్ఐఐటీ, కార్డియో వ్యాయామాలు చేసి 9 నెలల్లో 10 కిలోలు తగ్గానని కీర్తి చెప్పింది. ఆ సమయంలో తను చాలా గర్వంగా ఫీల్ అయ్యానని, కానీ జనాలు మాత్రం తను సర్జరీలు చేయించుకుందని అనడం చూసి బాధ కలిగిందని పేర్కొంది. "నేను ఎప్పుడూ నా ముఖంతో సహా అన్నింటినీ సహజంగానే ఉంచుకున్నాను. నా కష్టమంతా ఒక కత్తి కింద నలిగిపోయిందన్న మాట వినగానే కొంచెం బాధేసింది" అంటూ సర్జరీ పుకార్లను పూర్తిగా కొట్టిపారేసింది. ఆ తర్వాత 2020లో తాను యోగా వైపు మళ్లానని, అది తనకు మానసిక ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని కీర్తి తెలిపింది. ప్రస్తుతం తన ఫిట్‌నెస్ దినచర్యలో స్ట్రెంగ్త్ ట్రైనింగ్, యోగా, యానిమల్ ఫ్లో, కాలిస్థెనిక్స్ వంటివి భాగమయ్యాయని చెప్పింది. "మనం బొద్దుగా ఉంటే సన్నగా అవ్వాలంటారు, సన్నగా ఉంటే బొద్దుగా ఉండాల్సింది అంటారు.. ఈ ప్రపంచం ఎలా ఆలోచిస్తుందో అని ఒక్కోసారి ఆశ్చర్యమే-స్తుంది" అంటూ ఫైర్ అయింది. గత కొన్ని నెలలుగా తాను శారీరకంగా, మానసికంగా కొంత ఎదురుదెబ్బను తిన్నానని, అందుకే అందుబాటులో లేను అని కీర్తి ఓపెన్ అయ్యింది. అయితే జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినా, విరామం తీసుకోవాల్సి వచ్చినా తీసుకుంటాను కానీ.. ఎప్పటికీ వదులుకోను అంటూ రాసుకొచ్చింది. కీర్తి సురేష్ పెట్టిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్



కృతి శెట్టి గ్లామర్ ట్రీట్

ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె ఇప్పటివరకు అనేక తెలుగు సినిమాల్లో నటించి మంచి గుర్తింపును సంపాదించుకుంది. ఈ మధ్యకాలంలో ఇతర భాషా చిత్రాల్లో నటించడంపైనా ఆసక్తి చూపుతోంది. కెరీర్ ప్రారంభమైనప్పటి నుంచే తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తోంది. సినిమాల్లో మాత్రమే కాకుండా సోషల్ మీడియాలో కూడా అదే స్థాయిలో గ్లామర్ ట్రీట్ ఇస్తూ అభిమానులను అలరిస్తోంది. ముఖ్యంగా తన బ్యాక్ అందాలతో యువతను బాగా ఆకర్షిస్తుంది. అనేక సందర్భాల్లో తన వెనుక అందాలు హైలైట్ అయ్యేలా ఫోటోలకు స్టిల్స్ ఇచ్చింది. అలాంటి ఫోటోలు సోషల్ మీడియాలో భారీగా వైరల్ అయిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. ఈ బ్యూటీ ఫోటోషూట్‌లలో ఒకటి, రెండు ఫోటోలు తప్పనిసరిగా బ్యాక్ అందాలు హైలైట్ అయ్యేలా ఉండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. దీంతో ఆమె ఫోటోలకు మంచి క్రేజ్ ఏర్పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇలా కృతి శెట్టి తన గ్లామర్‌తో, ముఖ్యంగా బ్యాక్ లుక్‌తో పలుమార్లు యువత మనసు దోచుకుంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.